Sl. No. of Q.P. : 196

**Unique Paper Code:** 208164

**Name of the Course:** I B.A (Programme) / Telugu (A)

F

**Name of the Paper:** Functional Grammar & Language Skills

**Semester:** 1st Semester

**Duration:** 3 Hours

**Maximum Marks: 75**

**Instructions for the Candidates:** Write your Roll No. on the top immediately on receipt of this Question Paper.

1. వాక్యమును నిర్వచించి, వాక్యభేదాలను తెలియజేయండి.

   లేదా

   లింగములు ఎట్లేర్పడుతున్నాయో ప్రత్యయసహితంగా వివరించండి. **15**

2. ప్రత్యయము, ధాతువు – వీనిని గూర్చి వివరించండి.

   లేదా

   అసమాపక క్రియలను గూర్చి వ్రాయండి. **10**

3. ఈ క్రిందివానిలో ***మూడింటిని*** వివరించండి:

   (i) దేశ్యము
   (ii) క్త్వార్థకము
   (iii) చతుర్థీ విభక్తి
   (iv) ఏకవచనము
   (v) ప్రతిపదోక్త అవ్యయములు
   (vi) సర్వనామము **3X5= 15**

4. అశ్లీలప్రకటనల నియంత్రణ అవసరాన్ని పేర్కొంటూ పత్రికా సంపాదకునికి లేఖ వ్రాయండి.

   లేదా

   లౌడ్ స్పీకర్ల వల్ల ఎదురవుతున్న సమస్యలను వివరిస్తూ పోలీసు అధికారికి లేఖను వ్రాయండి. **10**

5. క్రింది జాతీయాలు, సామెతలలో ***రెండింటిని*** వివరించండి:

   (i) పొట్టకొట్టటం
   (ii) బుట్టలో వేసుకోవటం
   (iii) తులసివనంలో గంజాయి మొక్క మొలిచినట్లు
   (iv) కడుపులో లేనిది కౌగిలించుకొంటే వస్తుందా **2X2½=5**

6. ***రెండు*** పారిభాషిక పదాలను వివరించండి:

   (i) శైలి
   (ii) నాయకుడు
   (iii) శతకము
   (iv) రసము **2X2½=5**

P.T.O

7. ఈ క్రింది గద్యభాగాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి:

కొన్నింటిని మనము చాలా అపురూపంగా కాపాడుకోవాలి. స్నేహం గొప్పతనాన్ని, పవిత్రతను, లక్షణాలను తెలుసుకోవాలి. సంపదలను ఒకసారి పోగొట్టుకొన్నా మళ్ళీ సంపాదింపవచ్చును కాని స్నేహసౌభాగ్యాన్ని, శీలపవిత్రతను ఒకసారి పోగొట్టుకొన్నాక పునరుద్ధరించుకోవటం చాలా కష్టం. ఒకవేళ అది జరిగినా గాజుముక్కను అతికించినట్లే అవుతుంది. ఇక్కడే స్నేహప్రాధాన్యం వ్యక్తమవుతుంది. ఎంత స్నేహితులైనా వేర్వేరు అభిరుచులు ఉంటాయి. భార్యాభర్తలు సదా గొప్ప స్నేహితులుగా ఉండాలి. పరస్పరం అభిప్రాయాలను గౌరవించుకోవాలి.

స్నేహితులెప్పుడూ 'నేను', 'నాది' అని స్వార్థపరతతో వాదించుకోకూడదు. ఒకరి మాటను మరొకరు కాదనకుండా తన మాటను వినిపిస్తే గొడవలు ఉండవు. అప్పుడే వారి స్నేహానికి పరమార్థముంటుంది. మిత్రులు కలిసిమెలిసి తిరగటం, ఖర్చుపెట్టటం సహజం. ఇక్కడే జాగ్రత్తగా ఉండాలి. ఎప్పటికప్పుడు నిర్మొహమాటంగా పెట్టిన ఖర్చును ఇద్దరూ సమంగా పంచుకొని డబ్బు సంబంధాలను తేల్చివేసికొనటం ఉత్తమం. ఒకవేళ అలా సాధ్యం కాకపోతే ఇవాళ ఒకరు ఖర్చుపెడితే రేపు మరొకరు ఖర్చుపెట్టటం వల్ల కూడా స్నేహం నిలుస్తుంది. ఈ విషయంలో పోటీ పెరిగే మనస్తత్వాలు ఉండకూడదు. ఒకరికంటె ఒకరు ఎక్కువ ఖర్చుపెట్టాలన్న దర్పానికి పోకూడదు. డబ్బు మూలంగా మిత్రుల మధ్య వైషమ్యాలు రాకుండా ధనసంబంధాలు ఉండాలి.

అన్నిటికంటె స్నేహానికి ముప్పును కలిగించే అంశం మరొకటుంది. స్నేహితునితోపాటు అతని ఇంటిలోని వారందరితోనూ ఎంతో జాగ్రత్తగా మెలగాలి. ఎటువంటి అపార్థాలకు తావిచ్చే విధంగానూ ప్రవర్తింపకూడదు. ఒకరినొకరు చక్కగా అర్థం చేసికొని, ఒకరి ఆదర్శాలను మరొకరు గౌరవించటం మంచిది. ఆ విధంగా పరస్పరాదర్శాలను వాస్తవీకరించికొనే దోహదప్రయత్నం వల్ల మైత్రీబంధం మరింత బలపడుతుంది. పెద్దలు ఎంతో ముందుచూపుతో చెప్పిన ఈ అభిప్రాయాల వెనుక గల తత్త్వాన్ని గ్రహించాలి. ఆ ఉపదేశాలను చాదస్తపు మాటలుగా కొట్టిపారవేయకూడదు. అన్యోన్యత, పరస్పరగౌరవం, ఉత్తమ శీలసంపద కలిగినవారి స్నేహాలు కలకాలం పదిలంగా నిలిచి ఉంటాయి.

<@ప్రశ్నలు@>

1. డబ్బు విషయంలో మిత్రుల మధ్య ఎటువంటి జాగ్రత్తలు అవసరం?
2. జీవితంలో స్నేహం ప్రాధాన్యాన్ని తెలియజేయండి.
3. స్నేహానికి హాని కలిగించే అంశాలను పేర్కొనండి.
4. భార్యాభర్తల మధ్య స్నేహం ఎలా ఉండాలి?
5. ఈ గద్యభాగానికి తగిన శీర్షికను నిర్ణయించండి. 3X5 = 15